

https://epaper.agranetha.com

RNI NO : TELTEL/2015/66279

# అగ్రనేత

తెలుగు దినపత్రిక

Telugu Daily

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ ఎడిటర్ : ఉప్పగల్ల సంతోష్ కుమార్ సంపుటి : 09 సంచిక : 179 జిలు : 4 వెల: రూ : 2 గురువారం , 5 సెప్టెంబర్ 2024


## ఓఆర్ఆర్ పరిధిలోని 51 గ్రామాలు మున్సిపాలిటీల్లో విలీనం





**అగ్రనేత** న్యూస్ : జీహెచ్ఎంసీ పరిధిని పెంచే క్రమంలో తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఔటర్ రింగ్ రోడ్డుకు లోపల, చేరువగా ఉండే 51 గ్రామాలను సమీప మున్సిపాలిటీల్లో విలీనం చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ గెజిట్ నోటిఫికేషన్ వెంటనే అమల్లోకి వస్తుందని అధికారులు తెలిపారు. ముందుగా 45 పంచాయతీలను మున్సిపాలిటీల్లో కలపాలని ప్రభుత్వం భావించింది. కానీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలోని కేబినెట్ సబ్ కమిటీ సిఫార్సులతో మరో 6 పంచాయతీలను సైతం ఈ జాబితాలోకి చేర్చింది. తెలంగాణ మున్సిపాలిటీల చట్టం 2019కి సవరణ చేసిన సర్కారు.. 51 గ్రామాలను మున్సిపాలిటీల్లో విలీనం చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేసింది. గ్రామాలను సమీప మున్సిపాలిటీల్లో విలీనం చేసిన సర్కారు.. ఆ తర్వాత మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయనుంది. ఇప్పటికే పంచాయతీల కాలపరిమితి ముగియగా.. 2026 ఫిబ్రవరి 10 నాటికి జీహెచ్ఎంసీ పాలక మండలి గడువు ముగియనుంది. అప్పటిలోగా మున్సిపాలిటీలను సైతం జీహెచ్ఎంసీలో విలీన చేస్తారు.

## వయనాడ్ బాధితులకు నెల జీతాన్ని విరాళంగా ఇచ్చిన రాహుల్ గాంధీ



**అగ్రనేత** న్యూస్ :కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పెద్ద మనసు చాటుకున్నారు. ఇటీవలే కుంభవృష్టితో తీవ్రంగా దెబ్బతిన్న కేరళలోని వయనాడ్ కోసం విరాళం ప్రకటించారు. తన ఒక నెల జీతం రూ.2.3 లక్షలు విరాళంగా ఇస్తున్నట్లు వెల్లడించారు. వయనాడ్‌లో పునరావాసం కోసం కార్యక్రమాలు చేపడుతున్న కేరళప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి (కేపీసీసీ) ఈ సాయాన్ని అందజేశారు."వయనాడ్‌లోని మా సోదర, సోదరీమణులు వినాశకరమైన విషాదాన్ని చవిచూశారు. వారు ఎదుర్కొన్న ఈ నష్టాల నుంచి కోలుకునేందుకు మన మద్దతు అవసరం. అందుకే బాధితుల సహాయార్థం, పునరావాస ప్రయత్నాలకు నా వంతు సాయంగా నెల మొత్తం జీతాన్ని విరాళంగా ఇచ్చాను' అని రాహుల్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమకు తోచిన సాయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. కాగా, ప్రకృతి విపత్తులో సర్వం కోల్పోయిన బాధితుల కోసం ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ విరాళాలు సేకరిస్తున్న విషయం తెలిసిందే. విరాళాల సేకరణ కోసం ప్రత్యేకంగా 'స్టాండ్ విత్ వయనాడ్ %-% ఐఎన్‌సీ' అనే యాప్‌ను రూపొందించింది. వయనాడ్‌లో పునరావాస పనులకు సంబంధించిన పురోగతిని కాంగ్రెస్ ఎంపీ కే సుధాకరన్ స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు కేపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎం లిజు తెలిపారు.

## మారుమూల ప్రాంతాలకు సీఎం చంద్రబాబు.



విజయవాడ సింగ్‌నగర్ వరదలతో అతలాకుతలమైంది. ఇంకా జలదిగ్బంధంలో వందలాది కుటుంబాలు ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నాయి. వాళ్లందరి చెంతకు వెళ్తూ వారి బాధలను తెలుసుకుంటూ సీఎం చంద్రబాబు అప్పటికప్పుడు పరిష్కారమయ్యేలా ఆదేశాలిస్తున్నారు. వరదల మొదటి రోజు నుంచి ఇప్పటిదాకా ఫీల్డ్‌లోకి తానే స్వయంగా వెళ్తూ ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటున్నారు. బుల్డోజర్లు ఎక్కుతున్నారు.. నీళ్లలోకి దిగుతున్నారు.. స్వయంగా బాధితులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్నారు. వెంటనే పరిష్కరించాలని అధికారుల్ని ఆదేశిస్తున్నారు. వరద తగ్గడంతో బురద తొలగింపుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. శానిటేషన్ పనులకి 2100మంది సిబ్బందిని నియమించారు. వందకుపైగా ఫైరింజన్లు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. పొక్లెయిన్లు, టిప్పర్లతో వేస్టేజ్‌ను తరలిస్తున్నారు. ఇవాళ ఒక్క రోజే 6లక్షల ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు. 8.50లక్షల వాటర్ బాటిళ్లు, 3లక్షల లీటర్ల పాలు, 5 లక్షల బిస్కెట్లు ప్యాకెట్లు బాధితులకు అందించారు. మొత్తం 5లక్షలమందికి భోజన ఏర్పాట్లు చేశారు. వరద బాధితులకు సాయంపై 32మంది ఐఏఎస్‌లు ఎప్పటికప్పుడు ఆరాతీస్తున్నారు.విజయవాడకు బుడమేరు ప్రధాన సమస్యగా మారిందన్నారు సీఎం చంద్రబాబు. గత ప్రభుత్వం బుడమేరుని ఏమాత్రం పట్టించుకోలేదని.. ఐదేళ్ల కాలంలో ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. అమరావతి మునిగిపోయిందని కొంతమంది చేస్తున్న ప్రచారంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు చంద్రబాబు. అలాంటి వారిని సంఘ బహిష్కరణ చేయాలన్నారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలని కేంద్రమంత్రి అమిత్ షాను కోరామన్నారు చంద్రబాబు. విజయవాడ, అమరావతి ముంపు బారిన పడకుండా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. వరద బాధితులకు సాయం పేరుతో డబ్బు డిమాండ్ చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బాధితులందరికీ న్యాయం జరుగుతుందని.. ఎవరూ ఆధైర్యపడొద్దని అభయమిచ్చారు చంద్రబాబు.

## తెలంగాణ వరద బాధితులకు పవన్‌కల్యాణ్ భారీ విరాళం.






పవర్ స్టార్, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వరద బాధితుల కోసం భారీగా విరాళం ప్రకటించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సీఎం రిలీఫ్ ఫండ్ కి కోటి రూపాయలు వ్యక్తిగతంగా విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు పవన్ కల్యాణ్. మరి కాసేపట్లో సీఎం చంద్రబాబును స్వయంగా కలిసి కోటి రూపాయల చెక్ అందజేయనున్నారు పవర్ స్టార్. ఇక బుధవారం (సెప్టెంబర్ 04) మీడియాతో మాట్లాడిన ఆయన తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్ కి కూడా మరో కోటి రూపాయలు విరాళంగా ఇస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే కోటి రూపాయల చెక్‌ను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి తానే స్వ-యంగా అందజేయనున్నట్లు పవన్ వెల్లడించారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ లో సుమారు 400 పంచాయతీలు వరద బారిన పడ్డాయన్నడిప్యూటీ సీఎం ఒక్కొక్క పంచాయతీకి లక్ష రూపాయల చొప్పున విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. కోటి రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ కి పంపిన తర్వాత లక్ష చొప్పున ఆ 400 పంచాయతీలకు స్వయంగా తానే నేరుగా డబ్బు పంపిస్తానని ఆయన మీడియాతో తెలిపారు. ఈ లెక్కన చూసుకుంటే రెండు తెలుగు రాష్ట్రాల్లోని వరద బాధితుల కోసం పవన్ కళ్యాణ్ మొత్తం 6 కోట్ల రూపాయలు విరాళం ఇచ్చినట్లయ్యింది. కాగా డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కల్యాణ్ వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించడం లేదని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. దీనిపై స్పందించిన పవన్ తాను రంగంలోకి దిగితే రెస్క్యూ చర్యలకు ఇబ్బంది కలుగుతుందని అధికారులు తనకు నివేదించారన్నారు. అందుకే రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొనడం లేదని పవన్ క్లారిటీ ఇచ్చారు.

## తెలంగాణలో ఐదురోజులు అతిభారీ వర్షాలు



**అగ్రనేత** న్యూస్ : తెలంగాణలో వర్షాలు దంచికొడుతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా వరదలు పోటెత్తాయి. చెరువులు జలకళను సంతరించుకోగా.. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. భారీ వర్షాలకు సంభవించిన వరదలతో ఖమ్మం సహా పలుచోట్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తాజాగా వర్షాలపై వాతావరణశాఖ మరో కీలక అప్‌డేట్‌ను అందించింది. రాబోయే ఐదురోజుల పాటు పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. యానం, ఉత్తరాంధ్ర పరిసరాల్లో కొనసాగుతున్న అల్పపీడనం సముద్రమట్టానికి సగటున 3.1 నుంచి 7.6 కిలోమీటర్ల ఎత్తులో ఉందని.. ఎత్తుకువెళ్లే కొలది నైరుతి దిశలో వంగి ఉందని పేర్కొంది. గురువారం వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఈ క్రమంలో రాగల ఐదురోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని.. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్, మరికొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బుధవారం కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్,జ్త్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. గురువారం భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అతిభారీ వర్షాలు.. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలుచోట్ల ఉర-ుములు, మెరుపులు, ఈదురుగాలుతో కూడిన వర్షాలు పడుతాయని చెప్పింది. గడిచిన 24గంటల్లో నిజామాబాద్, మంచిర్యాల, సిద్ధిపేట, కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా సిద్ధిపేట జిల్లాలో కొహెడలో 22.3, సముద్రాల గ్రామంలో 21 సెంటీమీటర్ల భారీ వర్షాపాతం రికార్డయ్యిందని టీజీడీపీఎస్ వివరించింది.

## విద్యా కమిషన్ ఏర్పాటు పై గ మీడియా సమావేశంలో - జిట్టా సునీల్ కుమార్ యాదవ్

కూకట్ పల్లి సెప్టెంబర్ 04 ( **అగ్రనేత**




):గాంధీభవన్ లో జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర చైర్మన్ మామిడి రిషికేశ్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర మాజీ శాసనసభ్యులు జగ్గారెడ్డి విచ్చేసి పిల్లల సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా విద్యా కమిషన్ ఏర్పాటు చేశారని ప్రభుత్వాన్ని పొగడ్తలతో ముంచెత్తారు. అంతేకాకుండా జేబీఎం పిల్లల సమస్యల మీద అలుపెరుగని పోరాటం చేస్తున్న కృషికి ఫలితం లభించిందని ఆయన జేబీఎం ను మరోసారి అభినందించారు. జేబీఎం రాష్ట్ర కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పిల్లల సమస్యల మీద సానుకూలంగా స్పందిస్తూ విద్యా కమిషన్ ను ఏర్పాటుచేసిన ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క కి రాష్ట్ర మంత్రి మండలి కి ధన్యవాదాలు తెలిపారు.

# ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి జేకే నగర్ కాలనీవాసుల ఇళ్ల సమస్యలు పరిష్కరిస్తా :పరమేశ్వర్ రెడ్డి




ఉప్పల్, సెప్టెంబర్ 4 ( అగ్రనేత ):కాప్రా సర్కిల్ జమ్మిగడ్డ పరిధిలోని జేకే కాలనీలోని ఇళ్ల సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డిని కోరారు. జేకే కాలనీవాసులు బుధవారం ఉప్పల్‌లోని పరమేశ్వర్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందచేశారు. ఇదే విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించనున్నట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జగన్‌రెడ్డి, రమేష్ వంశరాజ్, వెంకటేష్, నర్సింహులు, భిక్షపతి, జంపన్న, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో రోడ్ల పరమత్తులను వెంటనే చేపట్టండి: జీహెచ్ఎంసీ కమిషనర్ ను కోరిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి




ఉప్పల్, సెప్టెంబర్ 4( అగ్రనేత ): కురుస్తున్న భారీ వర్షాలతో రోడ్లు బాగా దెబ్బతిన్నాయని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమే-శ్వర్ రెడ్డి పేర్కొన్నారు.వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లను తక్షణమే మరామ్మతులను చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి ని రజితాపరమేశ్వర్ రెడ్డి కోరారు.కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి బుధవారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని కలిసి వర్షాలతో దెబ్బ తిన్న రోడ్ల వివరాలను వివరించారు.ఉప్పల్ లో వరంగల్ జాతీయ రహదారిపై చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ పనుల కారణంగా కురుస్తున్న వర్షాలతో బాగా గుంతలు పడ్డాయన్నారు. జాతీయ రహదారితో పాటు కాలనీలలో దెబ్బ తిన్న రోడ్లను సైతం తక్షణమే మరామ్మతులను చేపట్టాలే చూడాలని కమిషనర్ ను కోరారు.

# ప్రభుత్వ స్థలాలను కాపాడాలని జిల్లా కలెక్టర్ కి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్




మౌలాలి, సెప్టెంబర్ 4 ( అగ్రనేత ): మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మీర్పేట్ మరియు కైలాసగిరి బస్తీలలో ఉన్న కమ్యూనిటీ హాల్ కు సంబంధించిన భూములను స్వాధీనం చేసుకొని కాపాడవలసిందిగా కోరుతూ మేడ్చల్ జిల్లా కలెక్టర్ కి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓల్డ్ మీర్పేట్ కాలనీకి సంబంధించిన కమ్యూనిటీ హాల్ కు సంబంధించిన స్థలం 450 గజాలు కబ్జా చేయుటకు ప్రయత్నం జరుగుతుందని, ఆ స్థలాన్ని కాపాడి ప్రహరీ గోడ నిర్మాణానికి జీహెచ్ఎంసీ నిధులు మంజూరై ఉన్నందున ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకొని ప్రహరీ గోడ నిర్మాణాన్ని పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్లు వివరించారు. కైలాసగిరి బస్తీలోని కమ్యూనిటీ హాల్ కు సంబంధించిన స్థలాన్ని ఆక్రమించడానికి ప్రయత్నం చేస్తూ ఇబ్బందులు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని వారు విజ్ఞప్తి చేశారు. ఆ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు. కమ్యూనిటీ హాల్ సంబంధించి గతంలోనే 80 లక్షల రూ-పాయలు నిధులు మంజూరై ఉన్నాయని తెలిపారు. ఈ రెండు స్థలాలను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని నిర్మాణాలు పూర్తి చేసినట్లయితే స్థానిక బస్తీలలోని ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు.

# ఎమ్మెల్సీ కోదండరామ్ కు గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ నేతల సన్మానం



హైదరాబాద్, సెప్టెంబర్ 4 ( అగ్రనేత ):తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులుగా నియమితులైన తెలంగాణ ఉద్యమ నేత ప్రొఫెసర్ ఎం. కోదండరామ్ కు గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ నాయకులు అభినందనలు తెలియజేశారు. బుధవారం హైదరాబాద్ లోని చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ఆయనకు జరిగిన పౌర సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ ను పూలబొకే, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, నాయకులు తన్నీరు శ్రీనివాస్, యర్రమిల్లి రామారావు, పులిపలుపుల ఆనందం, సీహెచ్ వీరారెడ్డి తదితరులు కూడా ప్రొఫెసర్ కోదండరాం ను సన్మానించారు.

# ఎమ్మెల్సీ పదవిని బాధ్యతగా భావిస్తా




**-ప్రజా సమస్యలను చట్టసభల్లో లేవనెత్తి వాటి పరిష్కారానికి కృషి చేస్తా**

**-త్యాగరాయ గానసభలో జరిగిన ఆత్మీయ పౌర సన్మాన సభలో ప్రొ.కోదండరామ్**

హైదరాబాద్, సెప్టెంబర్ 4 ( అగ్రనేత ): ఎమ్మెల్సీ పదవిని బాధ్యతగా భావి స్తానని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యలను చట్టసభల్లో లేవనెత్తి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు యం.నర్సయ్య ఆధ్యర్యంలో ప్రొఫెసర్ కోదండరామ్ కు ఆత్మీయ పౌర సన్మానం సభ బుధవారం త్యాగరాయ గానసభలో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కోదండరామ్ మాట్లాడుతూ..పదవి అనేది సాధనమే కానీ అది అంతిమ లక్ష్యం కాదు అన్నారు. తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో భాగంగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ తన వంతు ప్రయత్నాలు కొనసాగిస్తానని తెలిపారు. ప్రజల కోసం జీవితాలని అంకితం చేసిన రామ్ మనోహర్ లోహియా, కర్పూరి ఠాకూర్, గుమ్మడి నరసయ్య లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని ప్రజల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. తె లంగాణ అభివృద్ధి కోసం అన్ని వర్గాలు, సమూహాలు ఉద్యమకారులతో కలిసి ఎప్పటిలాగే పనిచేస్తానని వివరించారు. తెలంగాణ ఉద్యమం లో నడిచిన వారంతా తెలంగాణ జన సమితిలో ఉన్నారు కాబట్టి పార్టీ గొప్పగా నిలబడి ముందుకు సాగుతుందని అన్నారు. విలువలకు కట్టుబడి ఉద్యమం నుంచి పని చేస్తూ వస్తున్నామని అలాంటి వారితో కలిసి పనిచేసి రాష్ట్ర అభివృద్ధికి పాడుతానని తెలిపారు. విలువలకి కట్టుబడి పని చేసిన వారు దేశ రాజకీయాల్లో అనేకమంది ఉన్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాజకీయాల్లో ఉంటేనే మార్పు సాధ్యమని ప్రజల జీవనస్థితిగతులు మెరుగుపడతాయని భావించి తెలంగాణ జన సమితిని ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. ప్రొఫెసర్ జయశంకర్ సమకాలికుడు చంద్ర శేఖర్ మాట్లాడుతూ...జనంలో ఉండే వ్యక్తి జనం కోసం పనిచేసే వ్యక్తి కోదండరాం ఎమ్మెల్సీ రావడం అభినందనీయమని అన్నారు. ఆయనకు సన్మానం అంటే మాకు జరిగినట్టుగా భావిస్తామని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత తెలంగాణతో ముడిపడి ఉన్న వ్యక్తులు ఎవరు అని వెతికితే కోదండరాం ప్రముఖంగా కనిపిస్తారని అన్నారు. ప్రజల కోసం పోరాడే వ్యక్తి ప్రభుత్వంలో ఉంటే ప్రజలకు ఎంతో మేలు



జరుగుతుందని ఆయన అన్నారు. సభాధ్యక్షత వహించిన జనసమితి హైదరాబాద్ అధ్యక్షుడు ఎం.నర్సయ్య మాట్లాడుతూ.. కోదండరామ్ ను సన్మానించడం అంటే తెలంగాణ సమాజాన్ని, తెలంగాణ ఉ ద్యమకారులను సన్మానించడమేనని అన్నారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవం కోసం పనిచేసే కోదండరామ్ ను సన్మానించడం ఎంతో గొప్పగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రొ. కోదండరామ్ ను వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగస్తులు, జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ సభ్యులు, విద్యార్థి నాయకులు, పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. సభకు ముందు లోయర్ ట్యాంక్ బండ్ కట్టమైసమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి ఎన్టీఆర్ స్టేడియం, అశోక్ నగర్, జవహార్ నగర్, ఆర్టీసీ క్రాస్ రోడ్ నుండి వివిధ కళా బృందాలచే ర్యాలీగా త్యాగరాయ గానసభకు చేరుకున్నారు. కళాప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టి.జే.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బద్రుద్దీన్, ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మానేపల్లి లక్ష్మణ్, కోశా ధికారి ఎస్.సురేష్ కుమార్, అధికార ప్రతినిధి నాకోటి రవికాంత్, ముషీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్, నగర నాయకులు సయ్యద్ ఇస్మాయిల్, కే రాజు, సుధాకర్, అజయ్ గౌడ్, రవీందర్ యాదవ్, వెంకటయ్య, పుష్ప, శాంతాబాయి, అశ్వత్, ఎల్లప్ప, హనుమంతు గౌడ్, మాణిక్యం, సుధాకర్, పవన్, గోవింద్ తదిత రులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా సహకరించాలి-మల్కాజిగిరి డీసీపీ పద్మజ




**-మండప నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు పొందాలి**

**-ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలి**

**-నిబంధనలకు అనుగుణంగానే ఏర్పాట్లు ఉండాలి**

ఉప్పల్, సెప్టెంబర్ 4 ( అగ్రనేత ):గణేష్ ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా, శాంతి భద్రతలకు విగాథం కలిగించకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మల్కాజ్ గిరి డీసీపీ పద్మజ సూచించారు. రానున్న వినాయక చవితి పండుగ దృష్ట్యా మల్కాజ్గిరి డివిజన్ పరిధిలోని పోలీసులు, ట్రాఫిక్, జిహెచ్ఎంసి, మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్, అగ్నిమాపక శాఖల అధికారులు, సిబ్బందితో పాటు గణేష్ మండప నిర్వాహకులతో ఉప్పల్ లో డిసిపి సమన్వయ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జరగనున్న గణేష్ ఉత్సవాలకు మండప నిర్వాకులు తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్ తో పాటు సంబంధిత శాఖల పొందాలని తెలిపారు. అనుమతులను పొందాలని సూచించారు. ప్రతి పండగలకు, ఉత్సవాలకు, ఊరేగింపులకు, శోభాయాత్రలకు పోలీసుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, అలాగే మండప నిర్వాహకులు, భక్తులు పోలీసులకు సహకరిస్తూ సమన్వయంతో ఉ త్సవాలు ప్రశాంతంగా ముగిసేలా నిర్వహించుకోవాలన్నారు. గణేష్ నిమజ్జనానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లను ఆయా చెరువుల వద్ద సంబంధిత శాఖల అధికారులు కల్పిస్తున్నారని వాటిని ఉ పయోగించుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలన్నారు. గణేష్ నిమజ్జన శోభాయాత్రలను అర్ధరాత్రి వరకు నిర్వహించి ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా సాధ్యమైనంత త్వరగా ముగించాలని డిసిపి సూచించారు. అలాగే శోభాయాత్రలో కారణంగా ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాల ఏర్పాట్లు, విద్యుత్ దీపాల ఏర్పాట్లతో పాటు ఇతరాత్రా విషయాల్లో నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నిబంధనలకు అనుగుణంగానే సౌండ్ బాక్స్ లు, సౌండ్ సిస్టం లను ఏర్పాటు చేయాలని తెలిపారు. పండుగలను సంస్కృతి, సాంప్రదాయాలకు




మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. విగ్రహాల నిమజ్జన సమ-యంలో చెరువుల వద్ద వాహనాల వరస పద్ధతిని పాటించి అధికారుల సూచనల మేరకు నిమజ్జనం చేయాలని తెలిపారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మండప నిర్వహకులతో సమావేశాలను ఏర్పాటు చేసి గణేష్ ఉ త్సవాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వీలును బట్టి ప్రతి మండపం వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జనానికి ఫిట్ నెస్ ఉన్న వాహనాలను, అనుభవం కలిగిన డ్రైవర్లను మాత్రమే వినియోగించాలని తెలిపారు. నిమజ్జన ఏర్పాట్లను పకడ్బందీగా చేస్తున్నామని డిసిపి అన్నారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకున్న వెంటనే స్థానిక పోలీసులకు కానీ, సంబంధిత అధికారులకు కానీ సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామి, మల్కాజ్గిరి ఏసీపీ చక్రపాణి, ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి, మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డి, ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి, ఉప్పల్, మేడిపల్లి, ఘట్కేసర్, నాచారం, పోచారం, మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ కు చెందిన పోలీస్ అధికారులు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు మండపనిర్వాకులు పాల్గొన్నారు.

# స్వామి రామానంద తీర్థ సంస్థలో ఉచిత శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు

**పి ఎస్ ఎస్ ఆర్ లక్ష్మీ**

అగ్రనేత ప్రతినిధి భువనగిరి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఆద్వర్యంలో స్వామి రామానంద తీర్థ సంస్థలో గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ ఆర్ లక్ష్మీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా "దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన" పథకం ను గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. బేసిక్ కంప్యూటర్స్ (డాటా ఎంట్రీ ఆపరేటర్) కోర్సును 3 నెలల పాటు ఉచిత శిక్షణ, వసతి మరియు భోజనం ఉచితంగా అందించి, శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామన్నారు. ఇంటర్ పాసైన,18-35 సంవత్సరాల లోపు వయస్సు కల్గిన యువతీ యువకులు సెప్టెంబర్ 09-2024 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. ఎస్సీ/ ఎస్టీ/ మైనారిటీ అభ్యర్థులకు ప్రాదాన్యత ఉ




ఒటుందని ఆమె తెలిపారు. పూర్తి వివరాలకు పోన్ నెంబర్ (1) 9133908000 (2) 9133908111 (3) 9133908222 లను సంప్రదించాలని ఆమె కోరారు.

# మల్కాజిగిరి సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథన్

అగ్రనేత రిపోర్టర్ మల్కాజ్గిరి : హైడ్రా మిర్జాలగూడా రాక చిన్మయ్య



స్కూల్ రోడ్డు హుడా మాస్టర్ ప్లాన్ రోడ్డు 66 అడుగులు ఉండగా అది కొంతమేరకు రోడ్డుకు ఇరువైపులా అక్రమ నిర్మాణాలు జరిగినవి మరియు నాలా పైన కూడా అక్రమ నిర్మాణాలు జరిగినవి దీని నిమిత్తమై మిర్జాలగూడా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అందరూ హైడ్రా కమిషనర్ ఏ.వి రంగనాథన్ కు ఫిర్యాదు చేయడం జరిగినది వెంటనే స్పందించి అక్కడకు చేరుకోవడం మైనది అక్కడ ఉన్న మున్సిపల్ అధికారులతో మాట్లాడి దీనికి కారకులు ఎవరైనా వారిని ఉపేక్షించేది లేదు ఇట్టి విషయాన్ని లేదా మూడు రోజులలో పరిష్కరిస్తానని మిర్జాలగూడా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు చెప్పడం జరిగినది ఈ కార్యక్రమంలో శ్రీరామ్ యాదవ్, సత్యనారాయణ రెడ్డి పెరుమాళ్, రంనాథ్, డేనియల్, బాలాజీ, జీ.రాజేందర్ యాదవ్, అఖిల్, మరియు కాలనీ సభ్యులు.

# ఘనంగా డిపో మేనేజర్ మహేష్ కుమార్ జన్మదిన వేడుకలు



అగ్రనేత రిపోర్టర్ కాప్రా : వెల్ఫేర్ మెంబర్ ఆధ్వర్యంలో కుషాయిగూడ డిపో మేనేజర్ మహేష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన వెల్ఫేర్ మెంబర్స్ ఉద్యోగులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఆనందరావు, ఎం ఎఫ్ వెంకటేశ్వర్లు,కంట్రోలర్ పిఆర్ఎం రెడ్డి,సివిరెడ్డి వెల్ఫేర్ మెంబర్స్ నర్సింగరావు,సుధా, డ్రైవర్లు పరశురాములు, సురేందర్ గౌడ్, ఆంజనేయులు కండక్టర్లు దుర్గేష్ , చక్ర మోహన్, ప్రభాకర్, నరేందర్ ఉద్యోగులు పాల్గొన్నారు

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా మీడియా సమర్థవంతంగా పని చేయాలి: ఎంపీ ఈటల రాజేందర్






అగ్రనేత రిపోర్టర్ మేడ్చల్ మల్కాజిగిరి :ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో పిఐబి ప్రముఖ పాత్ర- జిల్లా పాలనాధికారి గౌతమ్ పోట్రు కేద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తోన్న ప్రజా సంక్షేమ పథకాలు అట్టడుగు స్థాయిలో ఉన్న వారికి కూడా చేరేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే... ఆ సంక్షేమ పథకాలు లబ్దిదారులకు చేరాయా లేదా అని నిర్ధారించుకొని వార్తలు రాయాల్సిన బాధ్యత మాత్రం పాత్రికేయులదేనని మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ లో పత్రికా సమాచార కార్యాలయం ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఏర్పాటు చేసిన వార్తలాప్ - వర్క్ షాప్ లో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన సమగ్ర సమాచారం మీడియా ద్వారా ప్రజలకు చేరవేయడంలో పత్రికా సమాచార కార్యాలయం (పిఐబి) ప్రముఖ పాత్ర పోషిస్తోందని ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఐబి లాంటి కేంద్ర ప్రభుత్వ కార్యాలయం నేడు మన మధ్యకు వచ్చి జిల్లా స్థాయిలో వర్క్ షాప్లను నిర్వహిస్తోందని ఇందుకు పిఐబి బృందాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు.. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ విధంగా అమలు అవుతున్నాయో దానికి సంబంధించిన ఫీడ్బాక్ అందించాల్సిన బాధ్యత పాత్రికేయులదేనని పాలనాధికారి అన్నారు.కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధీనంలోని పత్రికా సమాచార కార్యాలయం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తోందని, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కచ్చితమైన సమాచారాన్ని ప్రజలకు, మీడియా కు చేరవేయడంలో పత్రికా సమాచార కార్యాలయం ముఖ్య పాత్ర పోషిస్తోందని తెలంగాణ రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శృతి పాటిల్ తన స్వాగతోపన్యాసం లో తెలిపారు. జర్నలిస్టులు నైతిక విలువలు పాటిస్తూ, కచ్చితమైన వార్తలను సేకరించి ప్రజలకు మరిన్ని మంచి వార్తలు అందేలా చూడాలని, మనం వార్తలు రాసే ముందు నిర్ధారణ చేసుకోవడం చాలా ముఖ్యమని రచన జర్నలిజం కాలేజీ ప్రిన్సిపల్ ఉమా మహేశ్వర రావు అన్నారు. ఈ డిజిటల్ యుగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా మనల్ని మనం నవీకరించుకుంటూ వార్తలు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. మీడియా లో విలువలు, అభివృద్ధి జర్నలిజం, అంశాలపై ఆయన మాట్లాడారు. కృత్రిమ మేధ(%ూ×%) రోజురోజుకు అభివృద్ధి చెందుతోంది.. ఇది మంచి పరిణామమే కావొచ్చు. అయితే ఈ సాంకేతికతను కొందరు వేరే వాటికి ఉపయోగిస్తుండడం కలవర పెడుతోంది.కేవలం ఫొటోలు, వీడియోలే కాదు వాయిస్‌ను కూడా ఫేక్ చేయవచ్చు. సాంకేతికతను సరైన విధంగా వాడుకోవాల్సిన సామాజిక బాధ్యత పౌరులుగా మనందరి పై ఉందని సతేంద్ర గుప్తా అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి, మేడ్చెల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, పత్రికా సమాచార కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ డా. మానస్ కృష్ణ కాంత్ పిఐబి అధికారులు గాయత్రి, శివ చరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నా కుమారుల నుండి ప్రాణహాని ఉంది






**18 ఎకరాల భూమి, ఇల్లు లాక్కున్నారు**
**వారి నుండి రక్షణ కల్పించి.. భూమి, ఇల్లు అప్పగించేలా చూడాలి**
**మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించిన పులగం పిచ్చమ్మ**

హైదరాబాద్: సెప్టెంబర్: 4: అగ్రనేత న్యూస్: తాను, తన భర్త కాయాకష్టం చేసి సంపాదించిన ఆస్తులను లాక్కోవడంతోపాటు తమకున్న 18 ఎకరాల భూమిని తన కుమారులు అక్రమంగా లాక్కొని తనను ఇంటి నుండి గెంటివేశారని నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం పెరుక కొండారం గ్రామానికి చెందిన పులగం పిచ్చమ్మ ఆరోపించారు. తన భర్త పులగం ధర్మారెడ్డి, తాను కాయాకష్టం చేసి స్వగ్రామంలో ఇల్లును నిర్మించుకోవడంతోపాటు 18 ఎకరాల భూమిని కొనుగోలు చేసి సాగు చేస్తున్నామని తెలిపారు. తన భర్త మరణానంతరం కొడుకులు పులగం రఘుపతి రెడ్డి, పులగం వేణుగోపాల్ రెడ్డిలు తమ భార్యలతో కలిసి తన పేరిట ఉన్న 18 ఎకరాల భూమితో పాటు ఇంటిని వారి పేరిట బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. తన భూమిని, ఇల్లును తనకు ఇప్పించాలని కోరుతూ పులగం పిచ్చమ్మ న్యాయవాదులతో హైదరాబాదులోని తెలంగాణ మానవ హక్కుల కమిషన్ కార్యాలయంలో బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలను కని పెంచి, ఉన్నత విద్యావంతులుగా చేయించానని తెలిపారు. వృద్ధాప్యంలో ఉన్న తనను ఇష్టానుసారంగా తిడుతూ తన పేరిట ఉన్న 18 ఎకరాల భూమితో పాటు సొంతింటిని వారి పేరిట బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. వృద్ధాప్యంలో ఉన్న తనను తన కుమారులు ఆస్తికోసం ఇంటి నుండి గెంటివేసి తన ఆస్తులను చేజెక్కించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తన కుమార్తె వద్ద ఉంటున్నానని పేర్కొన్నారు. తన కుమారుల నుండి తనకు, కూతురికి, అల్లుడికి ప్రాణహాని ఉందని తెలిపారు. తన కుమారుల నుండి భూమితో పాటు ఇంటిని తనకు అప్పజెప్పి తనకు, తన కూతురు కుటుంబానికి ప్రాణ రక్షణ కల్పించాలని ఆమె మానవ హక్కుల కమిషన్‌ను కోరారు. పులగం పిచ్చమ్మకు న్యాయం జరిగేలా చూస్తాం: న్యాయవాది శ్రీనాథ్ వృద్ధాప్యంలో ఉన్న తల్లి ఆలనా పాలన చూసుకోవాల్సిన కుమారులు భూమిని, ఇంటిని లాక్కొని ఇంటి నుండి గెంటి వేయడం బాధాకరమని న్యాయవాది ఎ.శ్రీనాథ్ అన్నారు. బాధితురాలు పులగం పిచ్చమ్మకు న్యాయం జరిగేలా మానవ హక్కుల కమిషన్ తోపాటు తన వంతు కృషి చేస్తానని భరోసా కల్పించారు. పులగం పిచ్చమ్మ వెంట న్యాయవాది ఎ.సుధారాణి తదితరులు ఉన్నారు.

# గణేష్ విగ్రహాల పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరణ



అగ్రనేత రిపోర్టర్ మేడ్చల్ మల్కాజిగిరి :వినాయక చవితి పండుగ ను పురస్కరించుకొని ఈ సంవత్సరం, పర్యావరణం పై అవగహన కల్పించేందుకు. మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్, గౌతమ్ పొట్రు, %×ూూ% పోస్టర్లను ఆవిష్కరించారు. పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఎర్పాటు చేసుకోని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలొ భాగాంగ 8 అంగుళాల మట్టి గణపతి లను అందించి పర్యావరణం పై పెద్ద ఎత్తున అహగహన కార్యక్రమాలు %ు౹ూజదీ% నిర్వహంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అవగాహన కార్యక్రమాలలొ బాగంగా రాష్ట్ర వ్యాప్తం గా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శన ఆటోట్రాలీ ల ద్వారా పర్యావరణ సందేశంలతో ప్రదర్శన, ప్రింట్ మరియు ఎలక్ట్రనిక్ మీడియా ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టేందుకు %ు౹ూజదీ% సిద్దమౌతుంది. మట్టి గణపతి ద్వారా పర్యావరణ పరిరక్షణ పై పాఠశాలలో, కళాశాలల్లో క్విజ్ కార్యక్రమాలు నిర్వహించడం, చేతి వృత్తిల వారికి మట్టి విగ్రహలు తయారిపై శిక్షణ, ఆటోల వెనుక, పోస్టర్ల ప్రదర్శన, బస్టాప్ లలో హొర్డింగ్ లు మట్టి గణేష్ ల ద్వారా పర్యావరణ పరిరక్షణ పై కళాజాత కూడ నిర్వహించడం జరుగుతోంది. చెరువుల్లో మట్టి మేటలని తొలిగించటానికి చెరువులో స్వచ్చత కాపాడటానికి వినాయక చవితి సందర్బంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలాని మట్టి తో వినాయక విగ్రహలు తాయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చొచ్చని ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ చైతన్యవంతం చేసే ప్రయ-ంత్నం చేసారు. ఈ కార్యక్రమంలో %ు౹ూజదీ%, ప్రాంతీయ కార్యాలయం, మేడ్చల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ %దీ%.రాజేందర్ గారి సూచనల మేరకు వారి ఆఫీసు సిబ్బంది జి. లింగయ్య %ూజూ% తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి కంట్రోల్ రూమ్ కు ఏడు ఫిర్యాదులు.



సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు 7 ఫిర్యాదులు వచ్చినట్లు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి బుధవారం తెలిపారు. నారాయణఖేడ్ నియోజకవర్గం కొండాపూర్ మండలంలో వర్షాల వల్ల పంటలు నష్టపోయినట్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. భారీ వర్షాల వల్ల కూలినయులకు నష్టపరిహారం అందించాలని కోరినట్లు పేర్కొన్నారు. వర్షాల వల్ల సమస్య ఉంటే కంట్రోల్ రూమ్ ఫోన్ చేయాలని తెలిపారు. ఇప్పటిదాకా వచ్చినప్పుడు ఫిర్యాదులు రోడ్ల మరమ్మత్తులు ఇల్లు కూలిపోవడం నాకు పంట నష్టపరిహారం వివిధ సమస్యలపై వచ్చినందున ఇక ఏ సమస్య ఉన్న కంట్రోల్ రూమ్ కి ఫోన్ చేసి తెలుపగలరని ఆమె తెలిపారు.

# ఖమ్మం లో రాళ్ల దాడి పై ఖండిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి




అగ్రనేత న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: బుధవారం ఖమ్మం జిల్లాలో వరద బాధితులను పరామర్శించడానికి వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావు బృందం పైన కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు రాళ్లతో దాడి చేయడం హేయమైన చర్య అని మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షులు యం. పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అధ్యక్షతన దాడిని ఖండిస్తూ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డిలు మీడియా సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ పిలుపుమేరకు వరద బాధితులకు ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన బిఆర్ ఎస్ ఎమ్మెల్యే లు ఒక నెల వేతనాన్ని విరాళంగా అందిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వరదలను కూడా రాజకీయం చేస్తోంది అన్నారు. వరదలు వచ్చినప్పుడు బాధ్యత వహించి వారికి చేయూతను అందించాల్సిన ముఖ్యమంత్రి దాన్ని విస్మరించారన్నారు. వరద బాధితుల పరామర్శించి వారికి జీవితం ఇవ్వాలన్న ఆలోచనతో అక్కడికి వెళ్తే దాడులు చేయడం సరికాదు అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఖమ్మం కు వెళ్లి తూతూ మంత్రంగా వరద బాధితులను పరామర్శించి వచ్చారు తప్ప వారిని ఆదుకోలేదన్నారు.బిఆర్ఎస్ పార్టీ బృందం మాజీ మంత్రి ఇల్లు ఇల్లు తిరుగుతూ వారి కష్టాలు తెలుసుకొని ఇబ్బందులు గమనించి అత్యవసరంగా నిత్యవసర వస్తువులు అందజేశారు అని చెప్పారు. తిరిగి వస్తున్న సందర్భంలో రాళ్లతో దాడి చేసి అత్యాయత్నం చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ వాళ్ళను ఉసిగోల్పడన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.గతంలో అధికారంలో ఉన్నప్పుడు వరద బాధితులను మేము ఏ విధంగా ఆదుకున్నామో అదేవిధంగా సహాయం చేయాలని డిమాండ్ చేశారు.ప్రతిపక్షంలో ఉన్నవారు పరామర్శిస్తుంటే దాడి చేయడన్ని ప్రజలు చూసిచీదరించుకుంటున్నారు చెప్పారు. ప్రతిపక్షాలను కలుపుకొని పోయే బాధ్యత ప్రభుత్వం పైన ఉందన్నారు. వరద బాధితులకు ధైర్యం చెప్పి ఆసరా నిలవాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందన్నారు.వాతావరణ శాఖ హెచ్చరిక చేసిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంచేసి ఇంత విపత్తు కారణమయ్యారన్నారు మీరు ఇటుకలతో దాడి చేస్తే రాళ్లతో దాడి చేసే చర్యకు ప్రతి చర్య ఉంటుంది అన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బట్టి. జగపతి, మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి,పట్టణ పార్టీ కో కన్వీనర్లు లింగ రెడ్డి, జుబేర్ అహ్మద్, కండెల. సాయిలు, కౌన్సిలర్ జయరాజు, హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి,పాపన్నపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్, నాయకులు లింగం,జగన్, నరేందర్ రెడ్డి,రంజా, ఇస్మాయిల్, మోహన్, నవీన్,అమీర్,వేణు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు ఒకటవ పట్టణ మరియు రూరల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ లను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు




గూడూరు, అగ్రనేత: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా బదిలీ అయి బాధ్యతలు చేపట్టిన గూడూరు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శేఖర్ బాబు గారిని మరియు గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ కిషోర్ బాబు గారిని గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి, ఆయా స్టేషన్ ల పరిధిలోని పలు సమస్యలను సర్కిల్ ఇన్స్పెక్టర్ల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, మాజీ కౌన్సిలర్, తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ , గూడూరు నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎం.డి. అబ్దుల్ రహీం, గూడూరు పట్టణ ఉపాధ్యక్షుడు అరికట్ల మస్తాన్ నాయుడు, గూడూరు పట్టణ కోశాధికారి తక్కెళ్ళపాటి చంద్రమౌళి,గూడూరు పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

